సామాజిక విప్లవ ఘనత సీఎం జగనన్నదే



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

• కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్రంలో రాజ్యాధికారం పదవుల్లో అన్ని వర్గాలకు ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించడం, పేద వర్గాలకు ప్రభుత్వ పథకాలను నేరుగా అందించడం ద్వారా ఆయా వర్గాల్లో రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి తీసుకొచ్చి సామాజిక విప్లవ ఘనత సాధించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి చెప్పారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వాలు సాహసించని విధంగా నాలుగేళ్లలోనే సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు. పట్టణంలోని 1వ వార్డులోని మద్దూరుపాడులో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. అనంతరం ఆయా కుటుంబాలకు అందజేసిన పథకాల బుక్‌లెట్లను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నడూ లేని విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీలకు ఐదు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చి సామాజిక న్యాయాన్ని సీఎం జగనన్న చేతల్లో చూపించారని ఎమ్మెల్యే తెలిపారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావిస్తానని తొలి రోజే ప్రకటించిన సీఎం వైఎస్ జగన్ అందులో పేర్కొన్న 'నవరత్నాలు' అమలుకు అనుగుణంగా చర్యలు ప్రారంభించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పిస్తూ చట్టం చేశారన్నారు. అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల భద్రత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా దిశా చట్టం తీసుకువచ్చారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99.44 శాతం హామీలను అమలు చేశారని చెప్పారు. ప్రభుత్వం ప్రతి పేదవాడికీ అవసరమైన సంక్షేమ పథకాలను తలుపు తట్టి మరీ అందిస్తుందన్నారు. అందుకే సంక్షేమ పథకాల అమలు దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఏపీ నిలవగలిగిందని ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయాల్లో నిబద్ధత, నిజాయితీ కలిగిన నాయకుడు వైఎస్ జగన్ అని, దేశంలో మరే ముఖ్యమంత్రి కూడా ఈ విధంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణమస్తు, షాదీతోఫా ద్వారా గత టీడీపీ ప్రభుత్వం ప్రకటించిన దానికంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎక్కువగా లబ్ధి చేకూరుతుందని రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, ఈతముక్కల చంద్రశేఖర్‌రెడ్డి (చందు), నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, నాయుడు రాంప్రసాద్, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, కుందుర్తి కామయ్య, పోతనబోయిన వేణుగోపాలరావు, రమణమ్మ, పులి రజనీ, చక్రపాణి, స్కైలాబ్, వెంకయ్య, చేవూరు పద్మ, కనుపర్తి రాజశేఖర్, నాగేశ్వరమ్మ, పేరం వెంకటేశ్వర్లు, షేక్ నాయబ్ రసూల్, మండలి కృష్ణారావు, షేక్ షాహుల్ హమీద్, దేగా రాము, షేక్ మునీర్ జాన్, షేక్ ఖమర్‌బాబు, పూనూరు శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరస్పర సహకారంతో అభివృద్ధి సాధ్యం

• ఎంపీపీ మెట్టుకూరు శిరీష



కలిగిరిలో మాట్లాడుతున్న ఎంపీపీ మెట్టుకూరు శిరీష

కలిగిరి: అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పరం సహకారం అందించుకుంటూ ముందుకు సాగితేనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ మెట్టుకూరు శిరీష తెలిపారు. కలిగిరిలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై శాఖల వారీగా సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పూరిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల మతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు చూపుతున్నారన్నారు. టీడీపీకి చెందిన రావులకొల్లు సర్పంచ్ పూసాల వెంగపనాయుడు ఈ ప్రభుత్వ హయంలో అభివృద్ధి జరగడం లేదని ఆరోపించగా ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు వైఎస్సార్‌సీపీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఏ ప్రభుత్వంలో లబ్ధి చేకూరిందో ప్రజలకు తెలుసని, 2024 ఎన్నికల్లో సరైన తీర్పు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని దీటుగా సమాధానం చెప్పారు. సంక్షేమ పథకాల కోసం జన్మభూమి కమిటీలతో పడిన ఇబ్బందులను ప్రజలు ఇప్పటికి మరచిపోలేదని గుర్తు చేశారు. ఒక పక్క విమర్శలు చేస్తూనే గ్రామాల్లో సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటుతో సర్పంచులమైన మా దగ్గరికి వచ్చే నాథుడే కరువయ్యారని వెంగపునాయుడు ఆవేదన వ్యక్తం చేయడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్‌వీ కళాధర్‌రావు, వైఎస్ ఎంపీపీ నేలపాటి దొరసానమ్మ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటరు లిస్టు పారదర్శకంగా ఉండాలి

• నియోజకవర్గ ఎన్నికల అధికారిణి సువర్ణమ్మ



అధికారులతో సమీక్షిస్తున్న ఆర్‌ఓ సువర్ణమ్మ

ఉదయగిరి: ఓటరు జాబితాను సమగ్రంగా తయారు చేయాలని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటర్ల చేర్పులు, మార్పులపై జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, రాజకీయ వివిధ రాజకీయ పార్టీల నేతలకు నియోజకవర్గ ఎన్నికల అధికారిణి సువర్ణమ్మ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు పలు సందేహాలు ఆమె దృష్టికి తెచ్చారు. అనంతరం ఆర్‌ఓ సువర్ణమ్మ మాట్లాడుతూ ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా స్వచ్ఛంగా నియోజకవర్గం ఓటరు జాబితా తయారు చేస్తున్నట్లు చెప్పారు. అనవసరంగా ఓటర్లను తొలగించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఓట్ల తొలగింపులు, చేర్పులపై బీఎల్వోలు పూర్తి శ్రద్ధ తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 6,585 చేర్పులకు సంబంధించిన దరఖాస్తులు రాగా 3,655 తిరస్కరణ దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఓటర్ల చేర్పులు, మార్పులు కోసం మరో 1,122 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓటర్ల తొలగింపులకు సంబంధించిన ప్రత్యేకాధికారి మల్లికార్జున, వివిధ మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు

చేజర్ల: చేజర్లలోని సబ్ పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్ట్‌మాస్టర్ పెంచలయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డులను నూతనంగా నమోదు చేస్తామని, ఆధార్ కార్డులో పేరు తప్పుగా ఉన్నా సరి చేయబడుతుందని, ఫోన్ నంబర్‌ను ఆధార్ కార్డుతో లింక్ చేస్తారని తెలిపారు. చిన్న పిల్లలకు ఆధార్ కార్డు నమోదు చేస్తారన్నారు. అన్ని రకాల ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు, రేపు పశువులకు టీకాలు

వింజమూరు(ఉదయగిరి): మండలంలోని చాకలికొండ పశువైద్య కేంద్రం పరిధిలో ఈ నెల 30న బత్తినవారిపల్లిలో, 31న రాగిపాడులో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి కొమ్మి కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. ఈ శిబిరంలో పశువులకు గొంతువాపు, దొమ్మజబ్బు వ్యాధులకు టీకాలు ఉచితంగా వేస్తామన్నారు. ఈ గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పైప్‌లైన్‌కు శంకుస్థాపన



అల్లూరు: అల్లూరు నగర పంచాయతీలోని సింగపేటకు తాగునీటి పైప్‌లైన్ నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్ మంగళవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.9 లక్షలతో మంచి నీటి సరఫరా పైప్‌లైన్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ ఫణికుమార్, అసిస్టెంట్ ఇంజినీర్ వినోద్‌కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రితీష్‌బాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమన్వయకర్త రాజారెడ్డి

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వలంటీర్లు

• సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి

వింజమూరు (ఉదయగిరి): ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలను ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా ఉండి చేరువ చేస్తున్న వలంటీర్ల కృషి అభినందనీయమని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం వలంటీర్లతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడంలో వలంటీర్లు నిర్వహిస్తున్న పాత్ర ప్రశంసనీయమన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వలంటీర్లు ఇంకా కృషి చేయాల్సిన అవసరముందన్నారు. 2024లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ఉందని, దీని కోసం వలంటీర్లు తమకు కేటాయించిన కుటుంబాల పరిధిలో విస్తృతంగా పరిచయాలు పెంచుకుని సేవలందించి వారి ఆశీస్సులు పొందాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రతి ఇంటికీ ఎంతో కొంత లబ్ధి చేకూర్చిందన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని వలంటీర్లు వివరించాలన్నారు. సచివాలయ వ్యవస్థలో వలంటీర్లు వ్యవహరిస్తున్న కీలక పాత్ర గురించి ఇటీవల సీఎంను కలిసిన సందర్భంలో ప్రస్తావించానని రాజారెడ్డి తెలిపారు. వలంటీర్లకు పనిభారం ఎక్కువగా ఉన్నందున గౌరవ వేతనం కూడా రూ.10 వేలు పెంచే యోచనలో సీఎం ఉన్నట్లు చెప్పారు. సచివాలయాల పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం ప్రస్తుతతం కేటాయిస్తున్న రూ.20 లక్షలకు అదనంగా మరో రూ.20 లక్షలు కేటాయిస్తానని సీఎం చెప్పినట్లుగా ఆయన చెప్పారు. దీంతో అభివృద్ధిని మరింతగా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి సంబంధించి రూ.వెయ్యి కోట్ల మేర లబ్ధి ప్రజలకు చేకూరుతోందన్నారు. ఒక్క వింజమూరు మండలంలోనే రూ.145 కోట్ల మేర ప్రభుత్వం ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. వారి ఆరోపణలు ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. తమకు జరిగిన మేలును గుర్తించే 2024లో ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని రాజారెడ్డి సూచించారు. వలంటీర్ వ్యవస్థ మరింత పటిష్టంగా ఉండాలంటే 2024లో జగన్‌ను సీఎం చేసుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, సొసైటీ అధ్యక్షుడు మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, సర్పంచ్ సుజన, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరుం ేవునూరు శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, బసిరెడ్డి సుమలత, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువనేత అభినవ్‌రెడ్డి, ఇతర నేతలు పల్లాల కొండారెడ్డి, మద్దూరు బాబు, లెక్కల సుధాకర్‌రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ఆనంగి రాజేష్, పోలుబోయిన వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు వి.హైమావతి, వంశీ, ఎంపీడీఓ రాజేష్‌బాబు, తహసీల్దార్ రవీంద్రబాబు, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పరిశీలన



అశ్వినిపురంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

ఆత్మకూరురూరల్: మండలంలోని అశ్వినిపురం, నువ్వూరుపాడులో ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులరెడ్డి, డీఈఈ వెంకటేశ్వర్లు, పలు మండలా ఏఈల బృందం మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. ఇటీవల అనుమసముద్రంపేట దర్గా పరిసర ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించిన నేపథ్యంలో ప్రధాన వీధుల్లో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సంకల్పించారు. ఈ తరహాలోనే అనుమసముద్రంపేటలో ఏర్పాటుకు పరిశీలించి నివేదిక అందజేయాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశించారు. ఓపెన్ డ్రైయినేకి అయితే ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.80 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా. అనుమసముద్రంపేటలో ఈ తరహా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తే సత్ఫలితాలు ఉంటాయని అధికారులు తెలిపారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ వల్ల తరచూ కాలువలు శుభ్రం చేయాల్సిన అవసరం ఉండదని, దోమల బెడద లేకపోవడం, దుర్వాసన లేకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు. అన్నింటికి మించి మామూలు డ్రైనేజీ వ్యవస్థతో పోలిస్తే 3వ వంతు ఖర్చుతోనే భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయొచ్చునని అంచనాలు ఉన్నాయి. అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించి నివేదికలు ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు గడ్డం శ్రీనివాసులరెడ్డి, ఆత్మకూరు, మర్రిపాడు, అనంతసాగరం, సంగం, అనుమసముద్రంపేట, చేజర్ల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు నయోమి, సుదర్శన్, బ్రహ్మయ్య, భవాని, రవితేజ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

4న ఉపసర్పంచ్ ఎన్నిక

అనుమసముద్రంపేట: మండలంలోని వేల్పులగుంట గ్రామ ఉపసర్పంచ్ ఎన్నిక సెప్టెంబర్ 4న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ మంగళవారం తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం ద్వారా ఉప సర్పంచ్ ఎన్నిక ఉంటుందని, ప్రిసైడింగ్ అధికారిగా కావలియడవల్లి జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం ఓ వెంకటేశ్వరరావును నియమించినట్లు తెలిపారు.

ఆటల్లో రాణించాలి



విద్యార్థులను ఉల్లాసపరుస్తూ పలకరిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భాన్ని పుస్కరించుకుని కావలిలోని జేబీ కళాశాల మైదానంలో నియోజకవర్గ స్థాయిలో పాఠశాలల విద్యార్థులకు క్రీడాపోటీలను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. విశ్వోదయ విద్యాసంస్థల సారథ్యంలో డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి (డీఆర్) చిల్డ్రన్స్ ఫెస్టివల్‌లో భాగంగా ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఆర్డీఓ వీకే శీనానాయక్, విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, ఈతముక్కల చంద్రశేఖర్‌రెడ్డి , డాక్టర్ రాం సెంటర్ పర్యవేక్షకులు కూనం, తాతిరెడ్డి, దొడ్ల మనోహర్‌రెడ్డి, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మాల్యాద్రి పాల్గొన్నారు.

తెలుగు భాష ఔన్నత్యాన్ని గుర్తించండి



ఓట్టూరు మోడల్ స్కూల్‌లో అ,ఆ ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన

• ఘనంగా గిడుగు జయంతి వేడుకలు

ఆత్మకూరు: తెలుగు భాషను వాడుకగా ఉపయోగించే పదాల్లో అందంగా తీర్చిదిద్దిన మహామనీషి గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిరస్మరణీయుడని, తేనెలొలికే తెలుగు భాష ఔన్నత్యాన్ని విద్యార్థులు గుర్తించాలని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం గిడుగు వెంకట రామమూర్తి జయంతి రోజున తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం బీసీ పెంచలయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగు ఉపాధ్యాయులు కె మధుసూదన్‌శాస్త్రి, డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఐ కార్యాలయంలో...

స్థానిక రవాణాశాఖ కార్యాలయంలో ఎంవీఐ రాములు ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించా రు. భాషాభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.

ఘనంగా తెలుగుభాష దినోత్సవం

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మర్రిపాడు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో తెలుగుభాషా దినోత్సవంతో పాటు క్రీడా దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి, భారత హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు ప్రిన్సిపల్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు భాషపై పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండలంలోని నందవరం మోడల్ స్కూల్‌లో తెలుగుభాష దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఉట్టిపడిన సంప్రదాయం

ఆత్మకూరురూరల్: మండలంలోని కరటంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల, మహిమలూరు మెయిన్ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాల్లో తెలుగు సంప్రదాయం ఉట్టిపడింది. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన భగవద్గీత శ్లోకాలు, వక్తృత్వ పోటీలు, పుస్తక పఠనం, సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కరటంపాడు ఉన్నత పాఠశాలలో తెలుగుభారతి సేవా సమితి నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా గిడుగు జయంతి

అనుమసముద్రంపేట: తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలను ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి తెలుగు తల్లి విగ్రహం పూలమాల వేశారు. గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసులు, కేజీబీవీ ప్రిన్సిపల్ లక్ష్మి, ఏపీఓ నారాయణ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

సంగం: గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలను మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు నాగరాజు సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీటీ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం బుజ్జయ్య ఆధ్వర్యంలో తెలుగు పండితులు తెగులుభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులతో కలిసి స్కూల్ నుంచి బస్టాండ్ వరకు తెలుగుభాష గొప్పదనాన్ని తెలియజేస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తెలుగు భాషపై పోటీలు

ఉదయగిరి: స్థానిక అల్లూరు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. పద్య, పఠన పోటీలు, ఆంగ్ల పదాలు లేకుండా తెలుగు మాట్లాడడం , తెలుగు జానపద గేయాలు తదితర పోటీ అంశాల్లో విజేతలైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఎం.కిరణ్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు సోమశేఖర్‌తో పాటు వివిధ అధ్యాపకులు పాల్గొన్నారు.

కేజీబీవీలో

కావలి: ముసునూరులో ఉన్న కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యరాణి మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

నారాయణపురంలో

దగదర్తి మండలం నారాయణపురం మండల పరిషత్ స్కూల్లో డాక్టర్ కొండూరు హరినారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత గిడుగు రామమూర్తి పంతులు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం చీదరాల చెన్నయ్య, ఉపాధ్యాయురాలు తుమ్మల కల్పన పాల్గొన్నారు.

కావలి రూరల్: మండలంలోని ఒట్టూరు మోడల్ స్కూల్లో మంగళవారం ఘనంగా తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మహిమలూరులో సంప్రదాయ వస్త్రధారణతో ..



సంగం: గిడుగు చిత్రపటానికి నివాళులు..



ఆత్మకూరు: జెడ్పీహెచ్ ఎస్‌లో గిడుగు జయంతి

మాదక ద్రవ్యాలతో భవిష్యత్ అంధకారం



కలిగిరి: మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్ అంధకారంగా మారుతుందని సెబ్ ఎస్‌హెచ్‌ఓ బి. ఆశోక్‌కుమార్ తెలిపారు. కలిగిరిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో మాదక ద్రవ్యాల నిషేధంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు కలిగి ఉన్న, కొన్న, అమ్మిన, రవాణా చేసినా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, ప్రిన్సిపల్ అన్నవరపు శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిరోధానికి సహకరించండి

ఆత్మకూరు: మాదకద్రవ్యాల నిరోధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆత్మకూరు సెబ్ సీఐ బీ నయనతార అన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థినులకు మాదకద్రవ్యాలతో కలిగే నష్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కోటేశ్వరి, ఉపాధ్యాయులు, సెబ్ ఎస్సై టీ.కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

సమన్వయకర్త మేకపాటికి సత్కారం



మేకపాటిని సత్కరిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

కలిగిరి: ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దేవిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. సీతారామపురం మండలం అయ్యవారిపల్లిలో మంగళవారం సమన్వయకర్త మేకపాటిని కలిశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, స్థానిక నాయకులు వెంకట్రామిరెడ్డి, మస్తానయ్య, మాధవరెడ్డి, యలమందయ్య, బాలకృష్ణ, మదన్ పాల్గొన్నారు.

గండిపాళెం ప్రాజెక్ట్‌ను పరిశీలించిన ఈఈ



పనులు పరిశీలిస్తున్న ఈఈ వెంకటేశ్వర్లు

ఉదయగిరి: మండలంలోని గండిపాళెం ప్రాజెక్ట్‌లో జరుగుతున్న వివిధ మరమ్మతు పనులను మంగళవారం ఆత్మకూరు ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. అక్కడ చేపట్టాల్సిన పనులపై ఏఈ చంద్రమౌళితో చర్చించారు. ఇప్పటికే ముళ్ల చెట్లు తొలగించి కట్టలు చదును చేసినట్లు చెప్పారు. అనంతరం ఉదయగిరి ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు ఏఈలు వేణు, సురేష్, తదితరులున్నారు.

ఎమ్మెల్యేని కలిసిన విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం



కావలి: విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కావలి పట్టణ, కావలి రూరల్ మండల నూతన కమిటీలు స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. ఎమ్మెల్యేను శాలువాతో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షులు పుత్తూరు సుధా ఆచారి, కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం కొండ బిట్రగుంటలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నిర్మాణం జరుగుతున్న విశ్వబ్రాహ్మణ కుటుంబ అన్నసత్రం అభివృద్ధి పనులను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సీనియర్ నాయకులు సుబ్బనాచారి, పుత్తూరు జంగయ్య ఆచారి, పుత్తూరు నాగఆచారి, బ్రహ్మానందం ఆచారి, కోటిలింగం ఆచారి, సెక్రటరీ టి నరేంద్ర ఆచారి, రమేష్ ఆచారి, పుత్తూరు మురళి ఆచారి. ఆనంద ఆచారి శీనయ్య ఆచారి నాగార్జున ఆచారి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



కలిగిరిలోని క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న జెడ్పీటీసీ మాల్యాద్రిరెడ్డి

కలిగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో క్రీడాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి తెలిపారు. కలిగిరిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ క్రీడాదినోత్సవం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జెడ్పీటీసీ మాల్యాద్రిరెడ్డి మాట్లాడుతూ 'ఆడుదాం – ఆంధ్ర' కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోను రాణించాలన్నారు. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ సుప్రియ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి, కేడీపాడు పీఏసీఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలందరూ బడిలో చేరాలి

ఆత్మకూరురూరల్: 6 నుంచి 18 ఏళ్లలోపు పిల్లలందరూ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునేలా సచివాలయ సిబ్బంది, వలంటీర్లు శ్రద్ధ చూపాలని ఆత్మకూరు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ చెప్పారు. బట్టేపాడు సచివాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి తమ చిన్నారుల భవిష్యత్తు బాగుపడేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఇటువంటి వారందరూ చదువుకునేలా చేయాలన్నారు. ఇందుకోసం సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ విధానం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ–2 చలపతి, జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.